
21 APRIL 2020 | SPECIAL MAGAZINE

# CIVIL SERVICE DAY



సివిల్ సర్వీసెస్ జాతిపిత

CSEలో సక్సెస్ రేట్

## సివిల్ సర్వీస్ గురించి మీకు తెలియన వాస్తవాలు


सत्यमेव जयते

ప్రతి ఏడాది భారత దేశం ఏప్రిల్ 21న సివిల్ సర్వీస్ రోజుగా నిర్వహిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలన ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తున్న సివిల్ సర్వెంట్ల గౌరవార్థం ఈ రోజును జరుపుకుంటున్నాం. ఈ సివిల్ సర్వీస్ రోజున సివిల్ సర్వీస్ డే గురించి మీకు తెలియని 8 వాస్తవాలను అందిస్తున్నాం.



సివిల్ సర్వీస్ అనే పదం బ్రిటీష్ కాలం నాటిది.
బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలన
సమయంలో సివిల్ సర్వెంట్లు పరిపాలనలో
భాగం అయ్యారు. దీంతో వారిని పబ్లిక్ సర్వెంట్లు
అని పిలిచేవారు.





సివిల్ సర్వీసెస్ విధానాన్ని వారన్ హేస్టింగ్ మొదలు పెట్టారు. ఆ తర్వాత దీనికి మరిన్ని సంస్కరణలను చార్లెస్ కార్న్‌వాలిస్ చేశారు. కాబట్టి కార్న్‌వాలిస్‌ను సివిల్ సర్వీసెస్ పితామహుడు అని పిలుస్తారు.




స్వాతంత్ర్యానికి నాలుగు నెలల ముందు ఏప్రిల్ 21, 1947న మెట్‌కాల్ఫ్ హౌస్‌లో భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ తొలి సివిల్ సర్వెంట్ బ్యాచ్‌ను ఉద్దేశించి ప్రసంగించారు.



సర్దార్ వల్లభాయ్ పటేల్ తన ప్రసంగంలో సివిల్ సర్వెంట్లను 'స్టీల్ ఫ్రేమ్ ఆఫ్ ఇండియా' అని సంబోధించారు. అయితే ప్రస్తుతం ఉన్న సివిల్ సర్వీసెస్ నమూనా 1947 తర్వాత మార్చబడింది.





सत्यमेव जयते

# CABINET SECRETARY

సివిల్ సర్వెంట్లకు కేబినెట్ సెక్రెటరీ హోదా అత్యున్నత పదవి. తొలి కేబినెట్ సెక్రెటరీగా NR పిళ్లై 1950-53 వరకు పని చేశారు.



## AGE LIMIT

**21** — **32** on August 1 of that particular year of examination

సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ రాయడానికి పరీక్ష నిర్వహించే ఏడాది నాటికి 21 సవంత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉండాలి. అలాగే 32 ఏళ్లు ఆగస్టు 1కి మించకూడదు.



సివిల్ సర్వీస్ ఎగ్జామ్‌లో 900 ఉద్యోగాల కోసం దాదాపు 9 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ప్రపంచంలోనే అత్యంత కష్టమైన పరీక్షలలో ఒకటిగా నిలిచింది. ఇందులో సక్సెస్ రేట్ 0.1 నుంచి 0.3 వరకు మాత్రమే.

ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఏప్రిల్ 21, 2006
న తొలిసారి సివిల్ సర్వీసెస్ ఉత్సవాలను
నిర్వహించారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది అదే
రోజున విజ్ఞాన్ భవన్‌లో మంచి ప్రతిభ చూపిన
సివిల్ సర్వెంట్లకు ప్రోత్సహకాలు అందచేస్తారు.





# ఇక చివరగా

భారత ప్రభుత్వ చట్టం, విధానానికి అనుగుణంగా ఎన్నికైన భారత ప్రభుత్వం తరుపున పనిచేస్తారు. దాని పట్ల తమ అసమ్మతిని బహిరంగంగా చూపెట్టలేరు. ప్రభుత్వ అభిప్రాయాలు మరియు ప్రయోజనాలకు అనుగుణంగా నిర్దిష్ట నియమాలు మరియు విధానాలను రూపొందించడం వారికి తప్పనిసరి.